# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేది : 31-01-2026 సమయం : 1.20 గంటలు

## ముఖ్యాంశాలు

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రభుత్వం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకుంది.**

**పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సూచించారు.**

**వికలాంగుల పింఛన్ల 3వేల నుంచి 6వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**

**తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు.**

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సూచించారు.**

-----------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నమోదైంది . కుప్పంలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద పర్యావరణ పరిరక్షణకు ఉద్దేశించి రూపొందించిన ఇ-సైకిళ్ళను ఆయన ఈ రోజు ప్రజలకు పంపిణీ చేశారు. ఒకేసారి జిల్లా వ్యాప్తంగా 5 వేల 555 ఇ-సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరగడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డుగా నమోదు అయింది .

-----------------------

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ రోజు పర్యటిస్తున్నారు. గుడుపల్లె మండలం బెగ్గిలిపల్లెలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఆయన ఈ రోజు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొద్దిసేపు లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించే పింఛను తమకు ఎంతగానో ఉపయోగపడుతోందని లబ్ధిదారులు ఆయనకు వివరించారు.

-----------------------

పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సూచించారు. విశాఖపట్నం జిల్లా కేంద్రంలో పలు పరిశ్రమల యాజమాన్యాలతో ఆయన నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర తీర ప్రాంతం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో అంతే వేగంగా ఇక్కడ గాలి నాణ్యత తగ్గుతూ వచ్చిందని తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ మండలి

నిబంధనలను తప్పక పాటించాలన్నారు. నూతన సాంకేతికత సాయంతో వ్యర్థాల నిర్వహణ, గాలి నాణ్యత పెంపు తదితర చర్యలు తీసుకోవాలని సూచించారు.

----------------------

వికలాంగుల పింఛన్లను 3వేల నుంచి 6వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కాజలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన ఈ రోజు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

(వాయిస్.. 30 సెకన్లు)

రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ఈ రోజు ఉదయం నుంచి కొనసాగుతుంది. కర్నూలు జిల్లా కేంద్రంలో మంత్రి టి.జి భరత్, నెల్లూరు జిల్లా కేంద్రంలో మంత్రి పి.నారాయణ, నిడదవోలులో మంత్రి కందుల దుర్గేష్, అనకాపల్లి జిల్లా వెదురుపల్లిలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.

----------------------

తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని విద్యుత్ శాఖమంత్రి గొట్టుపాటి రవికుమార్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శాసన సభ ఉప సభాపతి కె.రఘురామ కృష్ణంరాజు తో కలిసి ఈ రోజు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్

అమలులోకి తీసుకొచ్చిన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు.

----------------------

దేశానికి కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధిలో జాప్యానికి కారణమయ్యే సమస్యలను పరిష్కరించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Pro-Active Governance and Timely Implementation - ప్రగతి సమావేశాలు దోహదపడ్డాయి. దేశం వ్యాప్తంగా 12 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో 387 రైల్వే ప్రాజెక్టులను ప్రస్తుతం ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ పోర్టల్ పర్యవేక్షిస్తోంది. వీటిలో 97 అధిక విలువ కలిగిన ప్రాజెక్టులను ప్రగతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమీక్షించారు. ఈ ప్రాజెక్టులలో హై-స్పీడ్ రైలు కారిడార్లు, ఫ్రైట్ కారిడార్లు, కొత్త లైన్లు, రైల్వే స్టేషన్ ఆధునీకరణ వంటి ప్రాజెక్టులు ఉన్నాయి.

ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్, చీనాబ్, అంజి ఖాడ్ వంతెన ద్వారా కాశ్మీర్ లోయకు అన్ని వాతావరణాలలో రైలు ప్రయాణం సుసాధ్యం చేశారు. ఈశాన్యంలో బైరాబి-సైరాంగ్ లైన్‌ను, తమిళనాడులోని పంబన్ వద్ద దేశంలో మొట్టమొదటి నిలువు-లిఫ్ట్ సముద్ర వంతెనను ప్రారంభించడం వంటి అత్యంత సంక్లిష్టమైన, ప్రతిష్టాత్మకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రైల్వే శాఖ పూర్తి చేసింది. భూ సేకరణ, అటవీ అనుమతులు, కేంద్ర-రాష్ట్రల సమస్యలను పరిష్కరించడం ద్వారా రైల్వే ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో ప్రగతి యంత్రాంగం కీలక పాత్ర పోషించింది.

----------------------

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 16 నుంచి ప్రారంభమైన స్వచ్చతా పక్వాడా కార్యక్రమం నేటితో ముగుస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా వాడవాడలా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో కూడా ప్రతి నగరం, పట్టణం, గ్రామంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పారిశుద్ధ్య పనులు, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా అధికారులు, ప్రజలు స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.

-----------------------

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో నిన్న నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. పట్టణంలో పై జంక్షన్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ..

వాయిస్.. 28

-----------------------

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 16 నుంచి ప్రారంభమైన స్వచ్చతా పక్వాడా కార్యక్రమం నేటితో ముగుస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా వాడవాడలా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

చేపట్టారు. రాష్ట్రంలో కూడా ప్రతి నగరం, పట్టణం, గ్రామంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పారిశుద్ధ్య పనులు, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా అధికారులు, ప్రజలు స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.

----------------------

రైతులు తరచూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా 22ఏ భూముల సమస్యకు పరిష్కారం చూపాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సిసిఎల్ఏ భూ పరిపాలన విభాగం కమిసనర్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై ఉన్నతాధికారులతో ఆయన నిన్న సమీక్షించారు. ఉన్నతాధికారుల స్థాయిలో ఈ సమస్యపై ఒక విధానం రూపొందిస్తే, ప్రభుత్వ స్థాయిలో చర్చించి ఒక నిర్ణయం తీసుకొనున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్‌లతో మంచి ఫలితాలు వస్తున్నాయని.. వాటిని మరింత సమర్థంగా నిర్వహించాలని మంత్రి సూచించారు.

----------------------

గిరిజన గ్రామాలకు రోడ్డు వసతి, తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కుశ గ్రామంలోని జలపాతాన్ని ఆమె నిన్న సందర్శించారు. అక్కడ కొలుపై ఉన్న స్వయంభూ శివలింగాన్ని

దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుశ జలపాతాన్ని ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

-----------------------

న్యూజిలాండ్ క్రికెట్ జట్టు భారత పర్యటనలో భాగంగా ఇరు జట్ల మధ్య నిర్వహిస్తున్న టి 20 సిరీస్ లో ఐదవ మ్యాచ్ ఈ రోజు జరుగనుంది. కేరళలోని తిరువనంతపురంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో రాత్రి 7 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ లో భాగంగా ఇప్పటికే నిర్వహించిన 4 మ్యాచ్ లలో భారత్ 3-1 ఆధిక్యతతో సిరీస్ ను కైవశం చేసుకుంది

-----------------------